ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 19, డిసెంబర్ 2023
16 పేజీలు




9వ పేజీలో...

## పరుశురామవతారంలో పరవశింపజేసిన భద్రాద్రి రామయ్య

-నేడు నిజరూపవతారంలో దర్శనమివ్వనున్న రాముడు



# మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం

## అధికారులపై కక్ష సాధింపు ధోరణి ఉండదు



కబ్జాకు పాల్పడిన వారిని ఉక్కుపాదంతో తొక్కేస్తాం

ప్రజా ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉంటాం

సంక్రాంతిలోగా మరో రెండు గ్యారెంటీ పథకాలు అమలు

విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, ప్రభాతవార్త : భూకబ్జాలకు పాల్పడిన వారిని ఉక్కుపాదంతో తొక్కేస్తామని, ప్రజల, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం లోని నూతన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోనే కాదు ఖమ్మం జిల్లాలోని యావత్ రాష్ట్రం లోనే ఎక్కడా కూడా భూకబ్జాలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వస్తే అటువంటి వారిని ఉక్కు పాదంతో అణచివేస్తామని,గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు, ప్రజా ఆస్తుల కు రక్షణ లేకుండా పోయిందని, ఇకపై అటువంటి దోరణి మానుకోవాలని, ప్రభుత్వ సొమ్ము కు ఇందిరమ్మ రాజ్యంలో తాము కాపలదారులుగా ఉంటామని పేర్కొన్నారు.

2 లో..



## మీరు తేలుస్తారా నన్ను తేల్చమంటారా?

భూ ఆక్రమణలపై ఉదాసీన వైఖరి వద్దు

సమగ్ర సమాచారంతో నివేదికలివ్వండి

అధికారులు ప్రజలకు జవాబు దారీగా ఉండాలి

పాలేరు నియోజకవర్గ రివ్యూలో సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం,డిసెంబర్ 18, ప్రభాతవార్త : గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల లెక్కలు తక్షణమే తేల్చాలని




## 21న సింగరేణి ఎన్నికలపై రాష్ట్ర హైకోర్టు తీర్పు

కొత్తగూడెం, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘా లకు జరుగుతున్న గుర్తింపు ఎన్నికల నిర్వహణపై ఈ నెల 21వ తేదీన రాష్ట్ర హైకోర్టు తీర్పు నివ్వనుంది. సింగరేణి ఎన్నికల నిర్వహణ ఆల స్యం అవుతున్నందు వల్ల కొన్ని కార్మిక సంఘా లు కోర్టును ఆశ్రయించడం వల్ల హైకోర్టు గతం లోనే డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహి ంచాలని తీర్పునిచ్చింది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఎన్నికలను కొనసాగుతున్న షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తిరిగి హైకోర్టు ఆదేశించింది.

16 లో..

## కార్మికుల పక్షాన గళం విప్పుతా

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



8వ పేజీలో...



9వ పేజీలో...

## ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్

# మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులు నడవక ముందే ప్రతిపక్షాలు కారు కూతలు కూస్తున్నాయని, దేనికైనా ఒక హద్దు ఉంటుందని, తొందరపడితే ప్రయోజనం ఉండదని, తమ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటుందని, ఎవరిపైనా కక్ష సాధింపు దోరణి ఉండబోదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ పొంగరబోతు గిత్తలా రంకేలేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చేప్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేస్తామని, వచ్చే సంక్రాంతి నాటికి మరో రెండు గ్యారెండీలను అమలు చేయబోతున్నామని తెలిపారు. ఈ నెల 20లోగా ప్రజల ముంగిట వైట్ పేపర్‌ను ఉంచుతామని, ప్రజాభీష్టం మేరకు ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని, శ్వేతపత్రం విడుదల చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ఎవరైనా భూదందాలు, ఇసుక దందాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే అటువంటి వారిని సహించబోమని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికితీసి బాధితులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని, ప్రభుత్వానికి అండదండలు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు.

# మీరు తేలుస్తారా.. నన్ను తేల్చమంటారా?

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆక్రమణల లెక్కలు తేల్చకపోతే తాను తేల్చాల్సి వస్తుందని హెచ్చరించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని అన్నారు. ప్రతీ అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, డబల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు తాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్‌కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజిఎస్ కింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ కింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీతో సీతారామ ప్రాజెక్టుకు నీరు వేళ్తుందా, ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ కు సంబంధించి, భూసేకరణకు, రైతులతో మాట్లాడతానని, పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేధిక సమర్పించాలన్నారు. తహాశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్‌లు పున: పరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు ఇట్టి విషయాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. 7 24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాలసిస్ రోగులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నది తెలపాలని, వైద్య విషయంలో పాలేరు ను ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఇబ్బందులు, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పాలసీలపై ఇన్ పుట్ ఇవ్వాలని, సమిష్టి గా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పున: సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని, ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, రెవిన్యూ, భూ, అనేక సెక్టార్లలో సంస్కరణలు తెస్తామని, అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమన, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా అధికారులు,డివిజన్, పాలేరు నిమోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చ





## పలు అంశాలపై చైర్మన్‌ను నిలదీసిన కౌన్సిలర్లు

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీలో సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. వివిధ అంశాలపై కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ మందడిసైదిరెడ్డిని నిలదీశారు. పట్టణంలో తాగు నీటివ్యవస్థ అస్త వ్యస్తంగా ఉందని చైర్మన్ నిర్లక్షమే ఇందుకు కారణమని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. పట్టణంలో పనులన్నీ పెండింగ్‌లో ఉన్నాయని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు అంతా సహకరించాలని పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. పట్టణాన్ని సుమారు రూ.1400కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ డ్రైవర్లు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ వాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలను, కొత్త వాహనాల కొనుగోలు గురించి చర్చించడం జరిగింది. అనంతరం మంత్రి వీలైనంత త్వరలో పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ నాయకులు ఎండి.అబ్దుల్ హాకీం, జిల్లా అధ్యక్షులు టి.పంతులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాబురావు, ముఖ్య సలహాదారులు ఎస్.హరినాథ్‌బాబు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు జి.రాములు, ఎస్‌కే.అఫజల్ పాషా, ఎస్‌కే.జానీ మియా, ప్రసాద్, అబ్రహం, వీరారెడ్డి, ఉపాధ్యక్షులు ఎండీ రఫీ, ఎస్‌డీ యాకుబ్, ఉస్మాన్ అలీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనుతో పాటు మరికొందరు టిఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిపాపయ్యల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరుగంటి రవి, పనస విజయ్‌కుమార్, పనస శంకర్, పనస శ్రీను, దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, జూకూరి వసంతరావు, కుడుముల వీరయ్య, పులి రాంబాబు, పనస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం

*అనంతగిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 19 మంది అయ్యప్ప స్వామి మాలధారులు ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్ప సా ్వమి దర్శనానికి తరలివెళ్లారు. అనంతరం అయ్యప్ప మాలధారులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. గురుస్వామి కొండపల్లి వాసు ఆధ్వర్య ంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టారు. అనం తరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

–కంకణాల వెంకట్ రెడ్డి

*చింతపల్లి ప్రభాతవార్త:*

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో శబరికొండ క్షేత్రంలో అయ్యప్ప స్వాములు ఘనంగా చేపట్టి 17వ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి కృపాతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్, మాస భాస్కర్, వెంకటేశ్వర స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లోజు జగన్, శ్రీనివాస్, గడ్డం శేఖర్, జిట్ట జగదీష్, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెమెళ్ళ వెంకటేశ్వర్లు (60) అనే వ్యక్తి అక్కడిక్కక్కడే మృతి చెందాడు. భార్య అనసూయ పరిస్థితి విషమంగా ఉంది.



అంబులెన్స్ సహాయంతో ఇరువురిని అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక ఎస్సై రవికుమార్ సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలానికి వెళ్ళి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెమెళ్ళ వెంకటేశ్వర్లు (60) అనే వ్యక్తి,తన సహచరురాలైన అనసూయ తో కలిసి టివిఎస్ ఎక్సెల్ వాహనంపై సత్తుపల్లి లో పనిచూసుకొని తిరిగి వడ్లగూడెం శివాలయానికి బయలుదేరి వస్తున్న క్రమంలో ముష్టిబండ సమీపంలో వడ్లగూడెం వెళ్ళే రహదారి వైపు తన ద్విచక్రవాహనాన్ని యుటర్న్ చేశాడు. ఎదురుగా మందలపల్లి వైపు నుండి వస్తున్న అశోక్ లేలైండ్ బులోరో వాహనం అదుపుతప్పి వేగంగా ఢీకొట్టడంతో వెంకటేశ్వర్లు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తన సహచరురాలు అనసూయ కు తలపై ,ముఖంపై తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు గుర్తించారు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై సంఘటనా ప్రాంతానికి వెళ్ళి వివరాలు సేకరించారు. కాగా మృతుడు వడ్లగూడెం శివాలయంలో గత కొంతకాలంగా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య ఉండగా వివిధ కారణాలతో అనసూయతో సహజీవనం చేస్తున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం.

## 'వార్త' కథనానికి స్పందన



కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో కబ్జాకోరల్లో సాకికుంట చెరువు అనే శీర్షికన ప్రచురితమైన 'వార్త' కథనానికి సోమవారం మహదేవపూర్ తహశీల్దార్ లక్ష్మీరాజయ్య స్పందించారు. కాగా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహిస్తామని అందాక సర్వేనంబర్ 141లోని సాకికుంట చెరువులో ఎలాంటి పనులు చేపట్టిన శాఖపరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## తాయో సీడ్స్‌తో అధిక దిగుబడులు సాధించవచ్చు..

-కంపనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు



రేగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త
తాయో సీడ్స్ వారి టిఎస్-063 మిరపరకంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని కంపనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాల రావు అన్నారు. రేగొండ మండలకేంద్రంలోని తూముల సదయ్య రైతు మిరప తోటలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. టిఎస్063 హైబ్రిడ్ సన్నరకం మిరపను ప్రజలు క్షేత్రాన్ని చూడడానికి చుట్టుప్రక్కల నుండి తరలివచ్చారు. మిరప తోటను సందర్శించిన రైతులు తోటలో వచ్చిన అధిక దిగుబడిని చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈసందర్భంగా రైతులతో కంపనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు, టిఎస్ ఎం చెన్న శ్రీధర్ మాట్లాడారు. ప్రస్తుత క్లిష్ట వాతావరణ పరిస్థితులను తట్టుకొని కొమ్మ ఎండు, వేరుకొల్లు, తెగుళ్లను తట్టుకొని ఎలాంటి ముడత వైరస్ లేకుండా మిరప చేను అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. గుబ్బనల్లి పలు రకాల తెగుళ్లను కూడా తట్టుకొని ఎకరానికి 35క్వింటాళ్ల దిగుబడిని అందిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ కృష్ణ, కంపనీ ప్రతినిధి రాజు, రమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :



నయీమ్ నగర్‌లోని ఫైన్ పాఠశాల విద్యార్థులు ఇస్రో 2023-24 సంవత్సరానికి గాను ప్లాటినం జుబ్లీ హైస్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్ పేర్‌లో ఫైన్ స్కూల్ విద్యార్థులు బి.మాధవ్, ఐ.వరుణ్ తేజ్‌లు శివకృష్ణ టీచర్ గైడ్ ఆధ్వర్యంలో క్లాత్ ప్రొటెక్టర్ ఫ్రమ్ రెయిన్ అనే అంశంపై ప్రాజెక్టును సమర్పించి రెండవ బహుమతి సీనియర్ విభాగంలో సాధించారు. ఈ పోటీలో బహుమతిగా నాలుగువేల రూపాయలు పొందారు. విద్యార్థులను ఫైన్‌స్కూల్ వ్యవస్థాపకులు ముగుల కుమార్ యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ కె.కవిత రాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ జట్టు ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని వివిధ కాలేజీలకు చెందిన క్రీడాకారులను సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 19నుంచి 24వరకు వీఐటీ యూనివర్శిటీ వెల్లూరులో జరుగుతాయని వారు తెలిపారు.

## ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
కేయూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ల శిబిరం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ పాల్గొని వాలంటీర్ల సేవలను అభినందించారు. సేవ ప్రతీ ఒక్క విద్యార్థి తన విద్యార్థి దశలో పాల్గొనే విధంగా కృషిచేయాలని అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో క్లీన్ అండ్‌గ్రీన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్, డీన్ ఆచార్య వై.నరసింహారెడ్డి, హాస్టేల్ డైరెక్టర్ ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య జె.కృష్ణవేణి, డాక్టర్ స్వరూపరాణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శశిధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ సునిత, వాలంటీర్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## తల్లాడలో ఘనంగా కావడి సేవ పల్లకీ ఊరేగింపు



తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త
తల్లాడలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి చతుర్ద వార్షికోత్సవం సందర్భంగా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తల్లాడ చరిత్రలో తొలిసారిగా షష్టి సందర్భంగా పురుషులు, మహిళలు తమిళనాడులోని పలనిలో మాత్రమే నిర్వహించే కావడి సేవ పల్లకి ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు. ఒక్కొక్కరు కావడి ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

## యువజన ఉత్సవాలలో యువ కళాకారులు పాల్గొనాలి

కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :
27వ.జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో కామేపల్లి మండలంలో ఉన్న 15 నుండి 29 సంవత్సరాల లోపు వయస్సు గల యువ కళాకారులు జానపద నృత్యము (ఫోక్ డాన్స్ గ్రూప్, ఫోక్ డాన్స్ సోలో) జానపద గేయాలు (ఫోక్ సాంగ్ గ్రూప్, ఫోక్ సాంగ్ సోలో) వ్యాసరచన, పోస్టర్ తయారీ, వక్తృత్వ పోటీ, ఫోటోగ్రఫీ లలో ప్రావీణ్యం గల ఉత్సాహవంతులు ఈనెల 21లోపు ఈ మెయిల్ అడ్రస్ లేదా మొబైల్ నెంబర్ 9951971166, 9948207271 లను సంప్రదించాలని ఎంపీడీవో కే.విజయభాస్కర్ రెడ్డి సోమవారం కోరారు.భక్త రామదాసు కళా క్షేత్రం ఖమ్మం లో ఈ నెల 22న ఉదయం 9 గంటల నుండి ప్రారంభించబడుతుందని తెలిపారు.ఈ సదవకాశాన్ని అర్హులైన యువజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మత్స్య పారిశ్రామిక సంఘం ఏర్పాటు..



-అధ్యక్షునిగా మాటూరి సమ్మయ్య

కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త
కాటారం మండలంలోని కొత్తపల్లి సుందర్‌రాజుపేట గ్రామంలో సోమవారం మత్స్య పారిశ్రామిక సంఘం లిమిటెడ్, కొత్తపల్లి కె-392 ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాజు హాజరై నిర్వహించగా, ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షునిగా మాటూరి సమ్మయ్య, ఉపాధ్యక్షునిగా బోగిరి శివాజీ, కార్యదర్శిగా మొగుర్ల బద్రి, డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలను ఏకగ్రీవం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.




## ధాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెంమండలంలోని వరి కోతలు మొదలైనప్పటికి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయకపోవడం పట్ల టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు మండిపడ్డారు. మండలంలోని వరి కోతలు మొదలై ధాన్యాన్ని దళారులు తీసుకుపోతుంటే ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని రైతులకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటా వరి ధాన్యానికి రూ.500ల బోనస్‌ను ఇస్తామని హామీ ఇచ్చిందని, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్‌ను కూడా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారుల ద్వారా ధాన్యం తరలిపోతుందని, రైతులకు అందాల్సిన బోనస్ కూడా కోల్పోతున్నారని ఆయన అన్నారు. అలాగే పత్తిపంటను కూడా కొనుగోలు చేసే విధంగా భద్రాచలంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ఆయన సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## దివ్యాంగులకు బస్‌పాసుల జారీ మేళా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం దివ్యాంగులకు బస్సు పాస్‌ల జారీ మేళాను నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకో మోటార్ బై ఆర్థో 40 శాతం మించి ఉండాలని వినికిడి, దృష్టి లోపం ఉన్నవారికి వంద శాతం ఉండాలని, మెంటల్ రిటార్టేషన్ ఉన్న వారి ఐక్యూ 69 శాతం కంటే తక్కువ ఉండాలని తెలిపారు. దివ్యాంగులు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటో సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఐడీ కార్డ్ సర్వీస్ చార్జ్ కొరకు రూ.50 తీసుకుని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించు దివ్యాంగుల బస్‌పాస్ స్పెషల్ క్యాంపు మేళాలో టీ.ఎస్.సీ బస్ పాసులను పొందాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన

చర్ల ప్రభాతవార్త:

చర్లలో గల గురుదేవ్ స్కూల్‌లో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన ఘనంగా జరిగింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, 100 దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందేవిశ్వమాతరమ్ పేరుతో చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా తానా అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. దీనిలో భాగంగా గురుదేవ్ విద్యాలయం విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 36 మంది సామూహిక గానం చేశారు. ప్రధానోపాధ్యాయులు హెచ్.జీ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు విశాల, విజయరాణి, నాగేంద్ర, హేమలత, కుమారి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# మంచినీటి సరఫరా నిలిపివేత

**-ప్రధాన పైపులైన్ లీకేజీతో**

**మండలంలోని నిలిచిన భగీరథ నీళ్ళు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు సోమవారం నిలిచిపోయింది. పెద్ద బండిరేవు గ్రామం వద్ద గుబ్బలమంగి వాగు సమీపంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటి పైపులైన్ ఎం.ఎస్.డి.ఐ పైపుల కాంక్రీట్ బెడ్లు కదిలి పైపులు ఊడిపోవడంతో నీటి సరఫరాలో లీకేజీ ఏర్పడింది. దీంతో నీటి సరఫరాను నిలుపుదల చేశారు. మండల పరిధిలోని పర్ణశాల వద్ద ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా గోదావరి నీటిని శుద్ద చేసి దుమ్ముగూడెం మండలానికి త్రాగునీటిని సరఫరా చేసే వారు.



అట్టి సరఫరాలో ప్రధాన పైపులైన్ గొట్టాలు ఊడిపోవడంతో మండలంలోని గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగిపోయింది. రెండు, మూడు రోజుల పాటు మరమ్మత్తులు నిర్వహించి మంచినీటి సరఫరాను పునఃరుద్దరిస్తామని భగీరథ సిబ్బంది తెలిపారు. అప్పటి వరకు దుమ్ముగూడెం మండలంలోని గ్రామాలకు మంచినీటి సరఫరాను నిలుపుదల చేయనున్నారు. ప్రత్యామ్నాయంగా గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా మంచినీటిని సరఫరా చేయాలని మండల వాసులు కోరుకుంటున్నారు.

## వైభవోపేతంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**-కళ్యాణంలో పాల్గొన్న మాగంటి సూర్యం కుటుంబసభ్యులు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల నందు గల శ్రీద్వారక సాయి శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం వైభవో పేతంగా జరిగింది. సోమవారం ఉదయం 5 గంటలకు స్వామి వారికి పంచా మృతాల తో రుద్రాభిషేకం చేశారు. అనంతరం మహిళా భక్తులతో నాగ దేవతకు ఆలయ పూజారి బైరవపట్ల వెంకటరత్నం, కుంకుమ పూజ నిర్వహించి భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్కను అందజేశారు. సాయంత్రం శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణంను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత మాగంటి సూర్యం కుమారులు ప్రసాద్‌బాబు, రమేష్‌బాబు సహకారం అందజేశారు. ముందుగా సూర్యం మనవడు మాగంటి సాయి సూర్య, కుటుంబసభ్యులు శ్రీస్వామి వారి పల్లకీ మోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**-పాడుపడ్డ బావిలో మృతదేహం లభ్యం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని సూపర్‌బజార్‌లోని సలీం టీ స్టాల్ ఎదురుగా గల పాడుబడ్డ బావిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని అక్కడి స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం తెలపగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసే కరీంగా స్థానికులు, పోలీసులు గుర్తించారు. కాగా మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడా .. లేక మరెవరైనా హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మారుమూల గిరిజనులకు వైద్యసౌకర్యాలు కల్పించాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు, కొండరెడ్ల గ్రామాలలోని గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్‌లో వైద్యాధికారులతో ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీలకు వైద్య సేవలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ హెల్త్ వాహనాల పనితీరు గురించి ఆయన అడిగి తెలుసుకుని ఆదివాసీ గ్రామాలలో ఆదివాసీలకు కొండ రెడ్లకు వాళ్ళ ఇంటింటికి వెళ్లి వైద్యం అందించాలన్నారు. అలాగే గిరిజనులకు మందుల కొరత లేకుండా కొనుగోలు చేయడానికి ఐదు లక్షల మంజూరు చేస్తున్నానని, గిరిజనులకుఫ ఉపయోగపడేలా మందుల నిల్వలు ఉంచుకోవాలని, ప్రస్తుతం ఏరియా హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు ముఖ్యంగా ఆదివాసీ గిరిజన మహిళలకు సుఖంగా కాన్పు కావడానికి గైనిక్ డాక్టర్‌కి ఇన్సెంటివ్‌గా 50వేలు అధికంగా ఇచ్చి సేవలు ఉపయోగించుకోవాలని, గిరిజనులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఉద్యానవనాధికారి అశోక్ కుమార్, జిల్లా వైద్యాధికారిని శిరీష, డిసిహెచ్ఎస్ రవిబాబు, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ప్రోగ్రాం మేనేజర్ రాములు, మొబైల్ డాక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

భద్రాచలం ప్రభాతవార్త:

చలికాలం ఎక్కువ అవుతున్నందున ఆశ్రమ పాఠశాల, గురుకులాలలో చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు సంబంధిత ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ఓ సురేష్ బాబు, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఉద్యానవనాధికారి అశోక్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, ఏవో గురుకులం నరేందర్, డిఈ హరీష్, సిబ్బంది నాగభూషణం, సుగుణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం



దుగ్గొండి, డిసెంబర్ 18, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే పిల్లలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎం రజిత, సునిత, జయలక్ష్మి, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ మండలాధ్యక్షునికి ఘన సన్మానం



బోనకల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త
ఖమ్మం సంజీవరెడ్డి భవన్, కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం అన్ని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు జావెద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యనరకమంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమర్థవంతంగా పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా బోనకల్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఖోఖోలో రాష్ట్ర స్థాయికి మల్లంపల్లి విద్యార్థి ఎంపిక



దుగ్గొండి, డిసెంబర్ 18, ప్రభాతవార్త
మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థిని ఎన్.శివాణి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థిని ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ స్వప్న మాట్లాడుతూ ఈ నెల 3న ధర్మారం హైస్కూల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 న్ ం వ త్స రా ల బాలబాలికల ఖోఖో పోటీలలో శివాని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 20, 21, 22 తేదిలలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటాం న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లా సం శారీరక దారుఢ్యం పెంపొం దిస్తుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లందాసు నిశాంత్‌కి నివాళ్లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వాళ్ళందాసి నిశాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహముపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిలీక ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, కాంగ్రెస్ మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పొలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్, రామాపురపు రాము, జన్ను రవి తదితరులు నిశాంత్‌కి నివాళ్లర్పించారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్నూరుకాపు సంఘం బాధ్యులు



చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మున్నూరుకాపు సంఘం బాధ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు మారెల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో నర్సంపేటలకు వెళ్లి ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సంఘం అభివృద్ధి సభ్యుల సంక్షేమానికి తమవంతు సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేను విన్నవించుకున్నారు. వీరి వెంట సంఘం బాధ్యులు దొడ్డ నర్సయ్య, మారెల్లి నర్సయ్య, బండి సదయ్య, తోట రాము, బండి చంద్రమౌళి, వల్ల సదానందం, తోట రవిబాబు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త
ఇటీవల అనారోగ్యంతో మరణించిన నెక్కొండ మండల మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి మాజీ జడ్పిటిసి తేజావత్ బాలు నాయక్ సతీమణి తేజావత్ బాజీ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, చల్ల చెన్నకేశవరెడ్డి, దొనికెల సారంగపాణి, గుంటుక సోమయ్య, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు ఉన్నారు.

## ఎస్ఐని కలిసిన అక్కల్‌చెడ కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త
మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నూతన ఎస్ఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవలే నూతన ఎస్ఐగా శ్రీనివాస్ చెన్నారావుపేటకు బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. కాగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, నాయకులు తూటి రమేష్, భూక్య సురేష్, ఎస్‌కే ఖయూజ్, బోనగిరి సారయ్య, లావుడ్య వెంకన్న, వీరు, తదితరులు ఉన్నారు.



## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

మహముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త
మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన కొడారి రజనీకాంత్(19) అనే యువకుడు అప్పుల బాధ భరించలేక గురు వారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి కొడారి పెద్ద రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త
మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి కిషన్‌రావు పల్లె నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న కాగితపు లక్ష్మణ్, అతని తల్లి కాగితపు వినోద గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కిందపడడంతో లక్ష్మణ్, వినోదాలకు తీవ్రగాయాలు పాలైనారు. వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా క్షతగాత్రులను పరిశీలించిన వైద్యాధికారి డాక్టర్ రాజు ఇరువురికి కాలు విరిగిందని నిర్ధారించారు. ప్రాథమిక చికిత్స అనంతరం 108వాహనంలో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

## నేడు సాయిబాబా మందిరంలో వార్షికోత్సవ పూజలు

గణపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గండ్ర సత్య నారాయణ రావు పద్మ దంపతులు తెలిపారు. ఆలయంలో ఉదయం ఐదు గంటలకు కాకడ హారతి, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చన సహస్రనామ అర్చనలు. 12గంటలకు మధ్యాహ్న హారతి, ఆలయంలో అయ్యప్ప స్వాములకు భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. ఆలయ వార్షికోత్సవ పూజ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందజేయాలి

కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త: అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రగతి నివేదికలు అందజేసే అంశంపై, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించనున్న సందర్భంగా ఆయా శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికలు అందజేఉయాలని చెప్పారు. 20వ తేదీన కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలుపై ఉదయం 10



గంటలకు డిప్యూటీ సెక్రటరీ, జిల్లా ప్రభారి అధికారి రవిప్రసాద్ ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అన్నారు. సమావేశానికి హాజరయ్యే వారు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

చంద్రుగొండ, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపురం గ్రామంలో విద్యార్థి అమృతవల్లి ప్రవీణ్‌కుమార్ (13) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు, పోలీసులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... వెంకటాపురం గ్రామానికి చెందిన శివ, లింగమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్‌కుమార్ సుజాతనగర్ మండలం వేపలగడ్డలోని గురుకుల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్నాడు. మూడు రోజుల క్రితం విద్యాలయం ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తండ్రి శివకు ఫోన్ ద్వారాసమాచారం ఇచ్చారు. దీంతో ఇంటికి తీసుకొచ్చి ఆస్పత్రిలో పరీక్షలు చేయించారు. పరీక్షించిన వైద్యుడు ఎలాంటి అనారోగ్యం లేదని చెప్పినట్లు తండ్రిశివ చెప్తున్నాడు. అప్పటి నుంచి అతడు కొంత నీరసంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై రవి తెలిపారు.

## ఫోటో, వీడియోగ్రాఫర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త: జిల్లా పౌర సంబంధిత అధికారి కార్యాలయంలో వీడియో కెమేరామెన్ ఫోటోగ్రాఫర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో వీడియో కెమేరామెన్, ఫోటోగ్రాఫర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని, కలెక్టర్ తెలిపారు. 2024 మార్చి 31 వరకు అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేయడానికి నియామకం చేస్తున్నట్లు చెప్పారు. నెలకు రూ.27,130 వేతనం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేరుగా నూతన కలెక్టరేట్‌లో ఎస్27 జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో దరఖాస్తులను ఈ నెల 21వ తేదీలోపుగా పంపించాలని చెప్పారు.

## బిఎల్‌ఓలు విధులు బాధ్యతగా నిర్వహించాలి

### తహసీల్దార్ వీరభద్రప్రసాద్

పినపాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త

బిఎల్‌ఓలు ఎన్నిక విధులలో భాగంగా తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో బిఎల్‌ఓలకు శిక్షణ నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు పినపాక, కరకగూడెం మండలాల బిఎల్‌ఓలు ఓటర్ జాబితా తయారీ, మార్పులు, చేర్పులు, మరణించిన వారి, వలస వెళ్లిన వారి ఓట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషించే విధంగా బిఎల్‌ఓలకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. 80 సంవత్సరాలు దాటిన ఓటరు వివరాలను తప్పక సేకరించాలన్నారు. ఫోటో ఎలక్ట్రోల్ వచ్చిన తర్వాత ఎలాంటి పొరపాటు జరగకుండా ఎన్నిక ప్రక్రియ సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రోల్ సక్రమంగా నిర్వహించడం వలన గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఓటుశాతం ఎక్కువగా పెరిగిందని తెలిపారు. సమావేశంలో మాస్టర్స్ ట్రైనర్స్ రామిరెడ్డి, రవికుమార్, సూపర్‌వైజర్లు వీరభద్రం, బాలకృష్ణ, రమేష్, రోశయ్య, ఎం వెంకటేశ్వర్లు, రెండు మండలాల బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



## పదేండ్లలో జరగని అభివృద్ధి పది రోజుల్లో జరుగుతుందా

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల

పినపాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టుకుంటూ 10 సంవత్సరాల అధికారాన్ని కాలయాపన చేస్తూ కుటుంబ అవినీతి పాలన కొనసాగించిన బిఆర్ఎస్ నాయకులకు పది రోజుల్లో కాంగ్రెస్ అభివృద్ధి చేయడం లేదని అడగడం విడ్డూరంగా ఉందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మి 10 సంవత్సరాలు అధికారాన్ని ఇస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరకుండా అవినీతి కుటుంబ పాలనతో మిగులు బడ్జెట్‌ని కాస్తా అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు. 10 సంవత్సరాల కాలాన్ని వృథా చేసి రైతులను మోసం చేసి గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలు సంక్షేమ కోసం కాంగ్రెస్‌ను నమ్మి కాంగ్రెస్‌కు పట్టం కడితే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను పేదలకు పారదర్శకంగా అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆ నేపథ్యంలోనే విధి విధానాలు తయారు చేయడం జరుగుతుందని, ఇంతలోనే నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ప్రశ్నించడం పట్ల పది ఏండ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని హామీలు నెరవేర్చిందో ప్రజలకు ప్రత్యక్షంగా తెలుసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: టీపీటీఎఫ్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు అందుకు గల కారణాలపై సమీక్ష సమావేశం నిర్వహించి, గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, రాష్ట్ర కౌన్సిలర్ భట్టా ప్రసాదరావు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారిలు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో భద్రాచలం డివిజన్‌లోని ఎనిమిది మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల, జోనల్ బాధ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. అన్ని శాఖలు సమీక్షించినట్లుగానే గిరిజన సంక్షేమ విద్యాశాఖను కూడా సమీక్షించి అభివృద్ధి కరమైన మార్పులను చేపట్టాలని నూతన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు కొత్త పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ పాఠశాలల సక్రమ నిర్వహణకు ఆరోగ్యకరమైన విధివిధానాలు రూపొందించాలని కోరారు. విద్యా శాఖలో నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని, బదిలీ చేయబడిన ఉపాధ్యాయులను నూతన స్థానంలో చేరుటకు విడుదల చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోవడం విచారకరమని అన్నారు. ప్రతి నెల 1వ తారీఖున జీతాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి.రాజు, బి.ప్రసాదరావు, ఎం.రామాచారి, టి.సత్తిబాబు, పి.గంగరాజు, ఎస్.కృష్ణబాబు, బి.రవి, బి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో అదనపు మీసేవ కేంద్రాలని ఏర్పాటు చేయాలి

### -న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతిపత్రం

చర్ల ప్రభాతవార్త: చర్ల మండలంలో సుమారు 50 వేల మంది జనాభాకు రెండు మీసేవ కేంద్రాలు నడిపిస్తున్నారని, దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, చర్ల మండలంలో మీసేవ కేంద్రాలను పెంచాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల మండల తహసిల్దార్ అనంత రామకృష్ణకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ



భద్రాచలం డివిజన్ నాయకులు ముసలి సతీష్ మాట్లాడుతూ.. మండలంలో రెండే మీసేవ కేంద్రాలు ఉండటంతో విద్యార్థుల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ఆధార్ అప్డేట్ చేయించుకోవడం, సర్టిఫికెట్లు అప్లై చేయడం, ప్రభుత్వ పథకాలకు అప్లై చేయడం ఏదైనా మీ సేవలో చేయించాల్సిన పరిస్థితి ఉండి కాబట్టి దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల తహసిల్దార్ మాట్లాడుతూ.. మీసేవ కేంద్రాలను పొడిగించేందుకు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా కోరారు. లేనియెడల జిల్లా కలెక్టర్‌ని కలవాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరిగిడి నరేష్, కనితి భాను ప్రకాష్, రాజేందర్, రాజు, సమ్మక్క, రాజమ్మ, నాగలక్ష్మి, రుక్మిణి, రవణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడేది బీఎంఎస్ మాత్రమే

## - బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి




*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:* సింగరేణిని కాపాడేది బీఎంఎస్ మాత్రమేనని, కాగడ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ఆధ్వర్యంలో జేవీఆర్‌వోసీలో జరిగిన గేట్ మీటింగ్‌లో, హెడానడఫీస్‌లో పరిగిన సమావేశంలో ఆయన బీఎంఎస్ హామీ పత్రాన్ని విడుదల చేశారు. సంస్థ పరిరక్షణకు గోలేటి నుంచి సత్తుపల్లి వరకు కార్మిక చైతన్య చేసి సింగరరేణిలో జరుగుత్ను అవినీతి అక్రమాలను ఎండగడుతూ కార్మిక హక్కుల పరిరక్షణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఏటీఎంగా మార్చుకొని నిధులు దుర్వినియోగంపై కార్మికులను చైతన్యం పర్చి ధైర్యంగా కార్మిక హక్కులను కాపాడిందని అన్నారు. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ద్వారా తీర్పులు వచ్చినా గత ప్రభుత్వం సింగరేణిలో చేసిన అక్రమాలు స్వయంగా సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కాబట్టి సింగరేణి ఎన్నికలకు భయపడి వాయిదాకు ప్రయత్నం చేసిందని, అదే పద్దతిలో కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం కార్మిక ఎన్నికలను వాడుకోవడంసరికాదని అన్నారు. బొగ్గుగని కారఇ్మకులకు 11వ వేతన ఒప్పందంలో ఎంజీబీ 19 శాతం, అలవెన్సులో 25 శాతం పెరుగుదలతో కూడిన మెరుగైన ఒప్పందం సాధించడంలో కీలకపాత్ర పోషించామని, ఇది చారిత్రాత్మకమైన ఒప్పందం అని అన్నారు. సీఎంపీఎఫ్‌లో జరుగుతున్న అవినీతిని బయటపెట్టి పోరాటం చేస్తుందని, బీసీఎంఎస్ సీఎంపీఎఫ్ ట్రస్టు బోర్డులో మిగతా సంఘాలు ఉన్నప్పటికీ అ వీతినిపై ఎందుకు ప్రశ్నించడం లేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఎంఎస్ నాయకులు మాధవ్‌నాయక్, నరేంద్రబాబు, మహేష్ కుమార్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, నాగప్రసాద్, సంగం చందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఢిల్లీలో ధర్నా

*అశ్వాపురం,డిసెంబర్18,ప్రభాతవార్త.*



ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఢిల్లీలోని అంబేద్కర్‌భవన్ వద్ద మూతికి నల్లమాస్కులు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ధర్నాలో వివిధ జిల్లాల మాదిగ జేఏసీ నాయకులతో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా నాయకుడు దేవంగి వెంకటరమణ పాల్గొన్నారు.

## రైళ్లను పునరుద్దరించాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌కు వచేఉ్చ రైళ్లని పునరుద్దరించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నా చేయడం తప్పనిసరి అని నాయకులు కొదమసింహం పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మాస్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కేవలం బొగ్గు రవాణ్ర కోసం మాత్రమే ఈ రైల్వే స్టేషన్ పనిచేస్తుంది తప్ప ప్రజల కోసం, ప్రజల సౌకర్యార్థం పనిచేయడం లేదని అన్నారు. ఒకవేళ రైల్వే విభాగం వారు ప్రకటించిన విధంగా వారంలోపు రైళ్లను నడపకపోతే ఆందోషళన చేయడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, ఎదులాపురం గోపాలరావు, ధర్మ, గుండా రమేష్, పవన్‌కల్యాణ్, చైతన్య, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగీలాల్ నాయక్‌కు సన్మానం

*జూలూరుపాడు, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్టంలో ఘన విజయం సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సందర్భంగా ఎన్నికల సమయంలో తమ విధులను అద్భుతంగా నిర్వర్తించి నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండి కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సన్మానించారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్, రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## అపరిచితులతో చిన్నారులు మరింతజాగ్రత్తగా ఉండాలి

*చుంచుపల్లి, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



అపరిచిత వ్యక్తులతో చిన్నారులు మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా ఏదైనా ఇస్తే వాటిని తీసుకోవద్దని మానవ అక్రమ రవాణా నిషేదిత, షీటీమ్ సిబ్బంది సూచించారు. మండలంలోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు చాక్లెట్లు, ఇతర తినుబండారాల్లో మత్తుమందు కలిపి ఇస్తారని, వాటిని తిన్న తర్వాత చిన్నారులను ఎత్తుకెళ్లి వేరే ప్రాంతాల్లో వారిని బిక్షాటన కోసం వాడుకుంటున్నారని అన్నారు. మీకు తెలిసిన వారు తప్ప ఇతరులతో ఎక్కువగా మాట్లాడకూడదని అన్నారు. ప్రినర్సిపాల్ ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## హార్ట్‌బీట్ స్వచ్ఛంద సంస్థకు ఆర్థిక సహాయం



*జూలూరుపాడు, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:* హార్ట్‌బీట్ స్వచ్ఛంద సంస్థకు సోమవారం మండల కేంద్రమైన జూలూరుపాడుకు చెందిన సాయి ఎక్సలెంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.8 వేలు ఆర్థిక సాయం చేశారు. ప్రిన్సిపాల్ శారద దేవి, కరస్పాండెంట్ కృష్ణప్రసాద్, అనీత, పుల్లారావులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష

*పాల్వంచ, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:* పాల్వంచలోని దశావతారములు గల శ్రీ సీతారామాలయంలో శనివారం నాడు జరగబోయే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల గురించి ఆలయ ఈవో రజిని కుమారి ఆధ్వర్యంలో సోమవారం సమీక్షించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లు, ఉత్తర ద్వార దర్శనం తదితర వాటిపై మాట్లాడారు. ఈ సమావేశంలో చలువాది ప్రకాష్, దోమల కిషోర్, బచ్చు శ్రీనివాస్, మాలె రాజేష్, రాంకుమార్, ఆలయ అర్చకులు గోపాలాచార్యులు, సిబ్బంది శివ, కాశీ, నరసమ్మలు పాల్గొన్నారు.



## వైభవంగా కోటమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

*జూలూరుపాడు, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:* మండలంలోని కోటమైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గణపతి హోమం, నవగ్రహ పూజ, కలశ పూజతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో చిట్లూరి మహేష్ బాబు, పద్మ, పెండ్యాల జగన్నాథం, శైలజ, ఈశ్వర రాజా, హేమశ్రీ దంపతులు పాల్గొని పూజలు చేశారు. భక్తుల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద విరణ చేశారు.



# కార్మికుల పక్షాన గళం విప్పుతా

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, డిసెంబర్ 18 – ప్రభాతవార్త: సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన చట్టసభల్లో గళం విప్పుతానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో సోమవారం జరిగిన అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కార్మికుల హక్కులు, కనీస వేతనాలు అమలుకు నోచుకోలేదని, నిత్యం నిర్బ ంధాలతో పాలన సాగించారని విమర్శిం చారు. కార్మిక చట్టాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంటే పరోక్షంగా సహక రించారని ఆరోపించారు. క్రమబద్దీకరణ హామీని అమలుచేయలేకపోయారని, కేంద్ర నిర్ణ యాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ రంగంగా మార్చి వేస్తున్నారని అన్నారు. కొత్త గూడెం నియోజకవర్గంలో అత్యధికమంది కార్మి కులు తనపై నమ్మకంతో చట్టసభకు పంపా రని, వారి ఆశయాలకు అనుగుణంగా సమస్యల పరి ష్కారం చట్టాల అమలుకు కృషి చేసానతనని హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను సన్మా నిం చారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వాసిరె ఒడ్డి మురళి, వంగా వెంకట్, కంచర్ల జమల య్య,రామకృష్ణ,అమర్‌నాథ్,కిషోర్ పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

-జాతీయ సంఘాలు పోగొట్టిన హక్కులు సాధించాం

-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 : సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్దే ధ్యేయంగా టీబీజీకేఎస్ పని చేస్తుందని, జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన హక్కులు తిరిగి సాధించామని, గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఓసీ నందు జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పాలనలో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో కార్మిక వర్గానికి అవసరమైన హక్కులు సాధించామని అన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కారుణ్య నియామకాల్లో భాగంగా 19463 మంది యువ కార్మికులు సింగరేణిలో కొలువు చేస్తున్నారని అన్నారు. గొప్పలు చెబుకుంటున్న జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఈ నెల 27న జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు నిస్వార్థంగా సేవలందించే టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, వర్మ, మునిగెల రమేష్‌బాబు, ఇంతియాజ్‌పాషా, సాగర్, రవి, సుధాకర్, రాజేష్ పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతన పెరుగుదల, ఇతర సమస్యలను పరిష్కరించాలి

- ఉపముఖ్యమంత్రికి వినతి

కొత్తగూడెం, డిసెంబర్ 18 – ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతన పెరుగుదల, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను సీఐటీయూ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర ప్రతినిధి బృందం సోమవారం సచివాలయంలో కలిసి ముందుగా ఉపముఖ్యమంత్రికి అభినం దనలు తెలిపారు. సింగరేణి మొదటి సమీక్షలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ప్రస్తావించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బి.మధు, పాలడుగు సుధాకర్ పాల్గొన్నారు.

## సింగరేణి డే వేడుకలకు ఏర్పాట్లు

కొత్తగూడెం, డిసెంబర్ 18 – ప్రభాతవార్త:



సింగరేణి కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 23వ తేదీన జరిగే సింగరేణి డే ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లును ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రధాన వేడుకల వేదిక, వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాట్ల గురించి డీజీఎం సివిల్ రాజశేఖర్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, సింగరేణీయులకు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్‌తో పాటు అధికారులు ఉన్నారు.

# గెల్లా అవ్యుక్తకు అత్యంత మేధావి అవార్డు

- 13 ఏళ్ల వయస్సులోనే పేజెంట్‌షోలో సత్తాచాటిన తెలంగాణ చిన్నారి

- అభినందనలు తెలుపుతున్న కొత్తగూడెం వాసులు



కొత్తగూడెం, డిసెంబర్ 18 – ప్రభాతవార్త: అమెరియా దేశంలోని సియాటల్ నగరంలో జరిగిన అంపవర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో కేవలం 13 ఏళ్ల అవ్యుక్తా గెల్లా అనే యువతీ అత్యంత మేధావి అవార్డును గెలుచుకుంది. మొత్తం 40 మంది పోటీ దారుల్లో ఆమె తన 13వ ఏట సాధించిన ఈవిజయం, 30 ఏళ్ల వయస్సు వరకు ఉన్న ఇతర పోటీ దారులతో పోటీస్తే విశేషం. ఈ సంస్థను మేనక సోనీ నడుపుతోంది. ఇది ఒక అలాభాయ సంస్థ. అవ్యుక్తా గెల్లా మిస్ టీన్ విభాగంలో తొలిసారి పాల్గొని తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. కాంగోలో జరుగుతున్న మౌనం నరమేధం అనే అంశంపై ఆమె చేసిన ప్రసంగం అనేక మందిని ప్రభావితం చేసింది. ఆమె ఆకతిలో ఉన్న ప్రజలకు ఆహారం అందేలా సహాయం చేయాలని, దానం చేయాలని అందరినీ కోరింది. ఆమె ప్రసంగంలో స్వర మార్పులు ప్రేక్షకులను ఆసక్తితో, ఉద్వేగంతో ఆలకించారు. ఆమె ప్రసంగ సమయంలో వావ్ అనే పదాలతో సబీకులు అలరించారు. ఆమె ప్రసంగం అనంతరం ఆపేక్షించలేని చప్పటలతో సభ ముగిసింది. ఈ యువత తన 7వ తరగతిలో స్పీచ్, డిబేట్ తరగతులకు హాజరవుతూ ఉండటం, ఆమె ప్రసంగం నైపుణ్యంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ఆమె ఈ తరగతులకు కేవలం కొన్ని వారాల క్రితం చేరారు. అవ్యుక్తా గెల్లాకు ఈ అవార్డు రావడం పట్ల జిల్లా వాసులు అభినందనలు తెలుపుతున్నారు.

## ప్రజల కోసం సమిష్టిగా పనిచేద్దాం

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం, డిసెంబర్ 18 – ప్రభాతవార్త: శాంతిభద్రతలు కాపాడుకోవడం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పనిచేద్దామని, అధికార యంత్రాంగం, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదులు, సమస్యలను తనదృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం తన నివాసంలో కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రెహమాన్, పలువురు సీఐలు, ఎస్సైలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, పలువురు కౌన్సిలర్లు కలిసి అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వాసిరెడ్డి సీతా రామయ్య, కంచర్ల జమలయ్యపాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీలో ఆధార్ సెంటర్లు పెంచాలి

-జిల్లా జేసీకి మాజీ జెడ్పీటీసీ దుర్గ వినతి



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 : పినపాక ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు ఆదార్‌కార్డుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్తగా ఆధార్ సెంటర్లు పెంచాలని కోరుతూ మణుగూరు మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా మణుగూరు, అశ్వాపురం మండలాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

**మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాలి...**

మణుగూరు మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాలని మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని కోరుతూ మణుగూరు మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ సోమవారం డీఆర్‌డీఏ పీడీని కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలోని ప్రజలు ఉపాధి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని సత్వరమే ఉపాధి హామీ పథకం అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజావాణి ద్వారా డీఆర్‌డీఏ పీడీని కోరినట్లు తెలిపారు.

# పరుశురామవతారంలో పరవశింపజేసిన భద్రాద్రి రామయ్య





**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు నిజరూపవతారంలో దర్శనమివ్వనున్న రాముడు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి సోమవారం దశవతారాలలోని ఆరవ అవతారమైన పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పరవశింపజేశారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు పరుశురామవతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి పరుశురామవతారం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను 21 మారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలు పొందుతారని భక్తులకు వివరించారు. పరుశురామవతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు మంగళవారం నిజరూప అవతారమైన రామావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో పరవశింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు కోమటిపల్లికు చెందిన శ్రీరామ భట్టార్ అనే వ్యక్తి అన్నమయ్య చరిత్ర - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎస్.శ్రీమణి సంగీత కచేరి ఆకట్టుకుంది. 5.30 గంటల నుండి 6 గంటల వరకు వరంగల్‌కు చెందిన సీహెచ్. నాగ నారాయణ అనే వ్యక్తి ఫ్లూటో (సోలో) కార్యక్రమం మంత్రముగ్గులను చేసింది. అనంతరం 6 గంటల నుండి 6.30



గంటల వరకు కొల్లూరుకు చెందిన పీ.నాగహరిప్రియ కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 6.30 గంటల నుండి 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన పద్మప్రియ వారి బృందంచే సంగీతం, 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భద్రాచలంకు చెందిన శ్యామల బృందం, కంచర్ల గోపన్న సేవా సమితి ఆధ్వర్యంలో సంగీతం, రాత్రి 8 గంటల నుండి 8.30 గంటల వరకు భద్రాచలంకు వనం శ్రీముఖి రఘుమయి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8.30 నుండి 9 గంటల వరకు ఒంగోలుకు చెందిన ఎమ్.ఎల్.వసుంధల ఆధ్వర్యంలో వీణ - సోలో కార్యక్రమం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయత్వంతో పరవశింపజేశాయి.

**-రామావతార విశిష్టత**

లోక కంఠకులైన రావణ, కుంభ కర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్య గ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తిని పొందుతారని వేదపండితుల ఉవాచ.

## ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో జరిగే ముక్కోటి పర్వదినం సందర్భంగా భక్తులకు చేసే ఏర్పాట్లను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం పర్ణశాలను సందర్శించి పరిశీలించారు. పర్ణశాల దేవాలయంలో జరిగే స్వామి వారి ఉత్తరద్వార దర్శనం ప్రదేశాన్ని పరిశీలించి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం వాహన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్‌కు వాహన పార్కింగ్ విషయమై తగు సలహాలను, సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల దేవాలయ ప్రత్యేక అధికారులు ఏఈవో శ్రావన్‌కుమార్, అనిల్‌కుమార్, పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి, పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఈ నెలలో కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు

**వాసెక్టమీ శాస్త్ర చికిత్సల పక్షోత్సవాలు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి మాలతి**

**ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

ప్రభత్వ ఆదేశాలననుసరించి జిల్లాలో ఈ నెలలో వాసెక్టమీ (కోత కుట్టు లేని) కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్స లు నిర్వహిచడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి మాలతి తెలిపారు.వాసెక్టమీ శాస్త్ర చికిత్స లు పక్షోత్స వాల సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో వైద్యధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ లో పురుషులు భాగస్వామ్మన్ని ప్రోత్సా హస్తూ వైద్యధికారుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ లో పురుషులు భాగస్వామ్యన్ని ప్రోత్సా హస్తూ వేసేక్టమీ ఆపరేషన్‌లు చేయించాలని, జిల్లా ఆసుపత్రి కి పంపించాలని ఆమె చెప్పారు ప్రోత్స హించిన వారికి రూ 200లు వేసేక్టమీ చేయించు కొన్న వారికి రూ 1100లు ప్రోత్సా కంగా ఇస్తారని చెప్పారు. సిబ్బంది తో వేసేక్టమీ (కోత కుట్టు లేని) ఆపరేషన్ ల గురించి అవగాహనా కల్పించి, వారిని మోటివేషన్ చేయాలని కోరారు. అలాగే జిల్లా ఆసుపత్రి లో ఏ రోజు చేస్తారో ప్రజలకు వివరించాలని చెప్పారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి సైదులు మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, డెంగీ శాంపిల్‌ను ఎక్కువగా చేయాలని, నివారణ కార్యక్రమాలను పగడబందిగా చేసి డెంగీ కేసులు పెరగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డి ఎస్ ఓ వేణు, హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:**





ప్రజావాణిలో వచ్చి నధరఖాస్తులు పరిష్కా రానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపుకలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి న్విహించి జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యలపై నివేదికలు ఇవ్వాలని సూచించారు. ధరఖాస్తులను ఎండార్స్ మెంట్ చేసి ఆయా శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# గిరిజనేతరుల సమస్యలపై చిన్నచూపు తగదు

53 ఏళ్లుగా

## గిరిజనేతరులపై ప్రభుత్వాలు వివక్ష



కరకగూడెం,(ప్రభాతవార్త): మండలపరిధిలోని రాళ్లవాగు వద్దగల పెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో సోమవారం కరకగూడెం మండల గిరిజనేతరులు ఐక్యవేదిక ఏర్పడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీ లో ప్రాంతాల్లో గిరిజనేతరులు ఎదుర్కోటుంన్న సమస్యలపై మాట్లాడారు. ఏళ్ల తరబడి ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరలను రాజకీయపార్టీల నాయకులు కేవలం ఓటు బ్యాంకుగానే పరిగనిస్తున్నారు. ఇది చాలా బాధాకరమని అన్నారు, ఎంతో కాలంగా ఇక్కడే పుట్టి ఇక్కడే జీవిస్తున్న వారి సమస్యలను పాలకులు పట్టించుకోవాలని అన్నారు. తమ పోరాటం ఆదివాసి గిరిజనులకు వ్యతిరేకం కాదన్నారు. వారి హక్కులకు భంగం కలగకుండానే తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే తమసమస్యల కోసం పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. గత 53 సంత్సరాలు నుండి ప్రభుత్వాల తమపై వివక్ష చూపుతున్నాయని ప్రభుత్వాల వివక్ష వలన గిరిజనేతరులు ఉద్యోగ, ఉపాధి, భూములపై రక్షణ లేక మానసింగా నలిగిపోతున్నారు. సూమారు 80 సంవత్సరాల నుండి గిరిజనేతరుల స్వాదినంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములపై, పోడు భూములకు ఎలాంటి భద్రత భరోసా లేకుండా జీవిస్తున్నారు. గిరిజనేతరుల భూములపై రుణ సౌకర్యం, రైతుబంధు, రైతుబీమ వంటి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందక దుర్భారమైన జీవితాలు అనుభవిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులు కనీసం నూతనంగా ఇల్లు కట్టుకోవాలన్న, తమ భూములు అమ్ముకోవాలన్న ఇబ్బందులు పడుతున్నారని సంఘం పేర్కొంది. ఇకనైన గిరిజనేతరులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం, పాలకులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొంపెల్లి పెద్ద రామలింగం, అక్కిరెడ్డి సంజీవ రెడ్డి, గంగనపల్లి నాగేశ్వరరావు, శివరాత్రి మధు, కొమ్ము కృష్ణ, గుడ్ల రంజిత్‌కుమార్, వంగరి సతీష్, ఇల్లెందుల సురేష్, బైరిశెట్టి వెంకటేశ్వర్లు, శేషగిరిబాబు, మల్లారెడ్డి, సారిక లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి

### మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు రవి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 :



రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు సాదనపల్లి రవి కోరారు. ఆయన సోమవారం స్థానిక సురక్షా బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా ప్రయాణికులు ఆటోలను ఎక్కకపోవడంలో ఓనర్‌లతోపాటు డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఆలోచించి డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు, శంకర్, శ్రీను, చారి, సాంబ, సూరినారాయణ, రాముడు, రషీద్, భద్రం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

### -మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 :



సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం అని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన సోమవారం ఇప్పటి వరకు టీబీజీకేఎస్ సాధించిన హక్కుల కరపత్రం విడుదల చేయాలని అన్నారు. 64 హక్కులు సాధించామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో ప్రజా ఆదరణ కోల్పోయి ఓడిపోయిందని, ఇప్పుడు యూనియన్ కూడా ఓడిపోయేలా ఉందని టీబీజీకేఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు అసభ్య పదజాలంలో మాట్లాడుతున్నారని అన్నారు. కార్మికులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే సహించమని ఎవరూ అధైర్య పడవద్దన్నారు. ఏ కష్టం వచ్చిన ఐఎన్‌టీయూసీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నామా వెంకటేశ్వర్‌రావు, సోమరాజు, టి.పెద్దనాగయ్య, రాజలింగు, ఖరీం, రాంశెట్టి కృష్ణచేతన్, తెప్ప శ్రీనివాస్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్షింతలతో ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 :



మణుగూరు పట్టణంలో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం పవిత్ర అక్షింతలు చేతబూని ప్రదర్శన నిర్వహించారు. జై శ్రీరాం అంటూ అయోధ్య శ్రీరాముడి పూజిత పవిత్ర అక్షింతలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ యాత్ర రామ జన్మభూమి వరకు జరుగుతుందని తెలిపారు. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్లు పెంచాలి

### -మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 :



పినపాక నియోజకవర్గంలో మండలాల వారీగా జనాభ సంఖ్య దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆధార్ సెంటర్లు పెంచాలని మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గాల సుధాకర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో ఆధార్ సెంటర్లు పెంచేందుకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి చేయాలని కోరారు. ప్రతి మండలంలో ఆధార్ కార్డుల కోసం సెంటర్లలో చిన్నపిల్లలతో తల్లిదండ్రులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిలబడుతున్నారని చంటి పిల్లలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సర్వర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

అశ్వాపురం, డిసెంబర్18, ప్రభాతవార్త.



ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు రాష్ట్ర శిశు సంక్షేమ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్కను సోమవారం ములుగులో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీతక్కను కలిసినవారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి గాదె ప్రతాప్‌రెడ్డి మంచు ఏకాంబరం వున్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 :

నేడు పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం 11 గంటలకు కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి సోమవారం తెలిపారు. లబ్దిదారులు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మణుగూరులో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18 :




మణుగూరు పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ మణుగూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రుద్ర వెంకట్ సోమవారం మణుగూరు డీఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేక ఇష్టారీతిన వాహనదారులు వేగంగా వెళ్తున్నారని, ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## వాలీబాల్ పోటీల్లో సత్తాచాటిన అనగాశ్రీకి ఘనసన్మానం

అశ్వాపురం, డిసెంబర్18, ప్రభాతవార్త.

ఈ నెల 13నుండి 15వరకు మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14విభాగం బాలికల వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు తరపున సత్తాచాటిన మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బచ్చలకూర వెంకన్న లావణ్య దంపతుల కూతురు అనగాశ్రీ ని సోమవారం మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో మొండికుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనగాశ్రీకి రెండువేల రూపాయలు నజరానా అందజేసి క్రీడలతో పాటు చదువులోనూ రాణించి పాఠశాల పేరు నిలబెట్టాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాబత్తుల ఉపేందర్ కందిమళ్ళ రాంరెడ్డి గుత్తికొండ పాములు కోట బిక్షంరెడ్డి ముస్కు శ్రీనివాసరెడ్డి కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి కోసూరి రాములు సుతారపు రంగయ్య పర్వత నరేష్ తోట సాయికుమార్ పగిడిపెల్లి లింగకుమార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్స్ కోసం ఉద్యమిస్తాం



*మరిపెడ,డిసెంబర్18,ప్రభాతవార్త*

పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని దీనిని తిరస్కరించాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడుతామని ఆల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సీతారాం అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పెన్షనర్స్ పితామహుడు నకరా జయంతి సందర్భంగా ఘనంగా పెన్షనర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుగులోతు అరుణరాంబాబులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో సీతారాం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని అవలంభిస్తుందని ఆరోపించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, గత 11సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి నవీన్‌కుమార్, ఎంపిడివో దన్‌సింగ్, ఎంపిపి అరుణరాంబాబులు హాజరుకాగా వై.రామ్మూర్తి, జి.వెంకట్‌రెడ్డి, రాములమ్మ, వెంకటయ్య, లింగయ్య, కె.వీరయ్య, అశోక్‌రెడ్డి, గోడిశాల వీరయ్య, వెంకటాచారి, కొమరయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఫాస్టర్



*మహబూబాబాద్,డిసెంబర్18,ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ నుండి భూక్య మురళినాయక్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఫాస్టర్ సంపత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుపాలని ఏసుక్రీస్తు కృప ఎమ్మెల్యేకు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఏసయ్య ఆశీస్సులతో రాష్ట్రంలోనే మహబూబాబాద్ నియోజకవర్గం ఏసుక్రీస్తు దీవెనలతో అభివృద్ధిలో మొదటిస్థానంలో ఉంటుందని అన్నారు. ఆయన వెంట 24వ వార్డు కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్, శంతన్‌రామరాజు తదితరులు ఉన్నారు.

## అవయవ దానం చరిత్రలో నిలిచిపోతుంది -అవయవదానం చేసిన స్వతంత్ర్య సమరయెధుడు రామస్వామి కుటుంబికులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్18,ప్రభాతవార్త*

మానవుడు చేసే అవయవదానంతో ఒక ప్రాణం నిలుస్తుందని మహబూబాబాద్ మెడికల్ కాలేజ్ వైద్యుడు వేముల భరత్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లాలోని కురవి మండలం నెరడ గ్రామానికి చెందిన స్వతంత్ర్య సమరయెధుడు పోతుగంటి రామస్వామి మరణించగా అతని కుటుంబ సభ్యులు అవయవదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఈ ప్రాంతంలో జరిగిన పోరాటంలో పాల్గొని తాను మరణించిన అనంతరం తన భౌతికకాయాన్ని మెడికల్ కాలేజికి ఇవ్వడానికి ముందుకు రావడం వెనుక ఉన్న ఆశయం గొప్పదని అన్నారు. ఆయన ఎంచుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా మరణాంతరం తమ అవయవాలను మెడికల్ కాలేజికి ఇవ్వాలని కోరారు. తద్వారా మెడికల్ కాలేజి విద్యార్థులు తమ మేదస్సును పెంపొందించుకొని సమాజ సేవ చేయడానికి ఉపయోగపడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర అవయవ శరార దాతల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్‌రెడ్డి, మెడికల్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ మౌనిక, స్వాతంత్ర్యసమరయెదుల సంఘం జిల్లా ప్రతినిధులు సింగు రమేష్, రవీంద్రగుప్తా, ముత్తిలింగం, శరత్‌కుమార్, హేమచందర్, ఉపేందర్‌రెడ్డి, మహేశ్వర్, వెంకన్న, జనాబాయి, కృష్ణచైతన్య, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే వీధి వ్యాపార దుకాణాలు



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్18, ప్రబాతవార్త:*

పట్టణంలో వీధి వ్యాపారుల కోసం నిర్మించిన దుకాణాల సముదాయన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావులుసోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ,వీధి వ్యాపారుల కోసం నిర్మించిన దుకాణాలు కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా కోర్టుపరిధిలో ఉన్నట్లు తెలిపారు.అయితే ఈ దుకాణాలను కొందరు ఆక్రమించి కిరాయిలకు ఇచ్చుకున్నట్లు తెలిందన్నారు.తక్షణమే వారు ఖాళీ చేసి అర్హులైనవీధి వ్యాపారులకు ఇవ్వాలన్నారు.కొందరి అండతో ఒకటి నుంచి నాలుగు దుకాణాలు అక్రమించి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నయనిఇలాంటి చర్యలుకు పాలప్పడితే చర్యలు తప్పవన్నారు.తక్షణమే మున్సిపల్ అధికారలు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.అయన వెంట మున్సిపల్‌మేనేజర్ ఆంకుషావళి, ఆర్‌ఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను అభినందించిన నల్లమోతు లక్ష్మయ్య



*కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పెంజరమడుగు ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, తాళ్లగూడెం సర్పంచ్ లకావత్ సునీత, యువజన కాంగ్రెస్

మండల నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, నల్లమోతు రవి లు ఎమ్మెల్యే కోరం కనకయ్యను సోమవారం అభినందించారు.ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే కాక మెజార్టీలోను రికార్డును సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచినందుకు గాను ఎమ్మెల్యే కనకయ్యకు పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఎంతగానో ప్రయోజనం కలగడంతోపాటు అభివృద్ధి వెలుగులు నెలకొంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య స్పష్టం చేశారు.తమ గెలుపుకు సహకరించిన కృషి చేసిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా కామేపల్లి మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కనకయ్య ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పొంగులేటి నియామకం పట్ల కామేపల్లి మండల కాంగ్రెస్ హర్షం

*కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం తో పాటు గిరిజన పార్ల మెంటరీ నియోజకవర్గం అయిన మహబూబాబాద్ పార్లమెంటుకి ఇన్చార్జిగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నియమించినందుకు కామేపల్లి మండల కాంగ్రెస్ సోమవారం హర్షం వ్యక్తం చేసింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ఏపూరి హేమమాలిని, సునీత లక్ష్మీనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షలు దేవేండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధక్షులు చల్ల మల్లయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బి.అనురాధ, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు,యువజన కాంగ్రెస్ మండల నేతలు నల్లమోతు వెంకట నరసయ్య, బోడ రాజేష్, గుండు సాగర్, మాలోత్ బావు సింగ్, ఆలోత్ శివ, భూక్య శ్రీరాములు, వినోద్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, అజ్మీర శివ నాయక్,చామంతుల విశ్వనాథం తెలిపారు.




## ఇల్లందు ఏరియాకు అభివృద్ధికి కృషి చేయాలి: జీఎం



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్18, ప్రబాతవార్త:*

ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోరం కనకయ్యను ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సోమవారం మర్యాదపూర్వకంగ కలిసిపుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగ కోరం కనకయ్య జీఎంతో ముచ్చటిస్తు ఇల్లందు ఏరియాలోని గనులపరిస్థితి,కార్మికుల సంక్షేమ వంటి అంశాలను అడిగి తెలసుకున్నారు.ఈ మేరకు నూతనంగ ఏర్పాటు కానున్న పూలపల్లి ఓసీ పైనే ఇల్లందు ఏరియామనుగడ అదారపడి ఉందన్నారు.ఇందు కోసం ప్రభుత్వం తరుపున కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.జీఎం విన్నపం స్పందించిన అయన ఏరియూనుకాపాడుకోవటంతో పాటు,కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.అయన వెంట ఎస్టేట్ అధికారి శివకుమార్,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## షాధీమూబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్18, ప్రబాతవార్త:*

అర్హులైన లబ్దిదారులకు షాదిముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ప్రజ సంక్షేమం కోసం ఏర్పాటు అయిన ప్రజాప్రభుత్వంలో ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలనే లక్ష్మంతో కాంగ్రెస్‌ప్రభుత్వం ముందుకు సాగుతుందని,అదిశగ సీఎం రేవంత్‌రెడ్డి అరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు,ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి,పద్మ,ఎంపీటీసీలు రాము,సురేందర్,ఎంపీడీఓ బాలరాజు,తహాశీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికుల క్రీడాపోటీలు



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్18, ప్రబాతవార్త:*

సింగరేణి దినోత్సవం సందర్భంగ సంస్థ పనిచేస్తున్న మహిళా కార్మికులకు,సేవా సమితి సభ్యులకు ట్రైన్సీస్‌కు, ఉద్యోగులకు,కార్మికుల కుటుంబ సభ్యులకుపలు రకాల క్రీడాపోటీలను నిర్వహించారు.ఈ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి డిసెంబర్ 23న జరిగే సింగరేణి డే సందర్భంగ బహుమతులు అందజేస్తున్నట్లు సింగరేణి అధికారలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సన్ మేనేజర్ సాయి స్వరూప్,సింగరేణి యుపీఎస్ ప్రధానోపాద్యాడు సుధాకర్ సేవా సమితి కోర్డినేటర్ సాంబయ్య,కార్యదర్శి విజయ,సులక్షణ, పాల్గొన్నారు.

# 'మొక్కవోనీ దీక్షతో ముందడుగు వేస్తూ..'

**-కరుడుగట్టిన కాంగ్రెస్ వాది..అలుపెరుగని బాటసారి.. -కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మేడిశెట్టి మొగిలి**



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

అధికారంలో ఉన్నా..లేకున్నా అనునిత్యం పార్టీ కోసం పనిచేస్తున్న కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, పార్టీలో పదవి ఉన్నా లేకున్నా సగటు కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న నాయకుడు అతనే మండలంలోని రంగపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేడిశెట్టి మొగిలి. 2001లో కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి చేయగా, తన సేవలను గుర్తించిన అధిష్టానం గ్రామ పార్టీ అధ్యక్షులుగా రెండు సార్లు నియమించింది. దీంతో మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రీయాశీలక పాత్ర పోషించాడు. మండల స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని తనదైన శైలీలో ముందుకు పోతూ పార్టీ ఏకార్యక్రమం చేపట్టినా ముందుండి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్రను పోషించాడు.

**-సొసైటీ డైరెక్టర్‌గా పోటీ..**

కాంగ్రెస్ పార్టీకి అప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయ ప్రతికూలతలు ఉన్నా పార్టీని బ్రతికించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నుండి సొసైటీ డైరెక్టర్‌గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన, ఎక్కడ వెనుకడుగు వేయకుండా, పార్టీని కాపాడుకుంటూ, కార్యకర్తల్లో ఉత్సాహం పట్టుసడలకుండ, తనతో పనిచేసే తోటివారితో ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ, ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ మార్క్ కనపడేలా ప్రణాళికలు తయారు చేస్తూ పార్టీని కార్యకర్తలు వదిలిపోకుండా చర్యలు చేపడుతూ ముందుకు సాగాడు.

**-కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా..**

కాంగ్రెస్ పార్టీని యోధానుయోధులు వదిలిపోతున్న వేళా పార్టీలోనే కొనసాగుతూ ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా, మొక్కఓనీ ధీక్షతో ముందడుగు వేస్తూ, పార్టీనే నమ్ముకొని నడక కొనసాగిస్తూ, నరనరాన కాంగ్రెస్ వాదాన్ని నింపుకొని, కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని నింపుతూ అలుపెరుగని బాటసారిలాగా నిత్యనూతన ఉత్తేజాన్ని నింపుకొని, కాంగ్రెస్ వాదాన్ని ప్రజల్లో బలంగా వినిపించే విధంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రీయాశీల పాత్ర పోషించాడు.

**-గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం..**

పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న మొగిలి సేవలను గుర్తించిన అధిష్టానం మండల పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. దీంతో మరింత రెట్టింపైన ఉత్సాహంతో మండల వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూ తన మార్కుతో పార్టీనీ అన్ని వర్గాలకూ దగ్గరికి చేయడంలో సఫలీకృతమయ్యాడు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం అవిశ్రాంతంగా భగీరథ ప్రయత్నం చేశాడు. ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు గెలువడం, పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. ఇలాంటి నాయకులను పార్టీ అధిష్టానం గుర్తించి వారి సేవలను మరింత వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.




## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



*దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 18,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో క్రీడాకారులకు కోండ్రు శ్రావణ్ కుమార్ వితరణ చేయగా అట్టి దుస్తులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ క్రీడలు శరీర ధారుఢ్యాన్ని పెంపొందించడమే కాక మానసిక ఉల్లాసాన్నిస్తాయని అన్నారు. అలాగే క్రీడలు పల్లెల్లోని యువత కలిసికట్టుగా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు. జాతీయ స్థాయిలో క్రీడలు రాణించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కొర్స సాగర్, వాడె వెంకట్రావు, కాక ప్రసాద్, పొట్ట శివాజీ, మోకాళ్ల జితేష్, సోయం చరణ్, అంకంపాలెం జారె యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ధనుర్మాస పూజలు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున స్థానిక వాసవి దేవాలయంలోని శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. పలు రకాల ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకాలు జరిపి అలంకరించారు. పలువురు భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## నారంవారిగూడెంలో ఇరుముడి మహోత్సవం



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో గల రామాలయంలో అయ్యప్పమాల ధారుల ఇరుముడి మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గురుస్వామి దొంగల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులకు స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఇరుముడి కార్యక్రమాన్ని జరిపారు. దాదాపు 41 రోజులు అయ్యప్ప మాలతో కఠిన దీక్ష చేయగా వారికి గురుస్వామి ఇరుముడులు కట్టారు. అనంతరం వారు శబరిమల అయ్యప్పను కొండపై దర్శించుకునేందుకు పయనమయ్యారు.

# అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుర్రాల రవీందర్ డిమాండ్**

**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుర్రాల రవీందర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. గతంలో కూడా ఇదే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించి



నటువంటి సంఘటనలు ఎన్నో ఉన్నప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులని నియమించాలని, ఈసంఘటనపై సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నంలో ట్రైబల్ వేల్ఫేర్ అధికారులు ఉన్నారని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిపై కేసు పెట్టకుంటే రాష్ట్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈసమా వేశంలో ప్రజాసంఘాల జేఏసీ నాయకులు పీక కిరణ్ కుమార్, విద్యార్థి సంఘం నాయకురాలు ఆకుల లలిత, బాపు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న జగన్ నాయక్

**-మంత్రి చేతుల మీదుగా అజీమ్ ఖాన్‌కు స్కూటీ బహుమతి**

**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ జగన్ నాయక్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 30వేల మెజారిటీ వస్తే మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అజీమ్ ఖాన్‌కు సంతోషంగా బహుమతి ఇస్తానని ప్రకటించారు. అన్నమాట ప్రకారంగా సోమవారం మంథనిలో ఐటీ పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహరాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అజీమ్‌ఖాన్‌కు రూ.80వేల విలువ గల స్కూటీని బహుమతిగా అందజేశారు. ఈసంద ర్భంగా జగన్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి, దుద్దిళ్ల కుటుంబానికి శ్రీపాదరావు కాలం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అజీమ్ ఖాన్‌కు బహుమతి ఇవ్వడం



చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి పూజలు



**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం లో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి పూజలు నిర్వహించారు. ప్రధాన పూ జారి త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో వేదపండితులతో ఉదయం శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం, వెండి కవచ అలంకరణ అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్.మహేష్, ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, అడప సమ్మయ్య, శ్యాంసుందర్ దేవుడా, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్థులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెలమలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. కొను గోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వరరావు, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ తోనే నా ప్రయాణం-ప్రజా తీర్పును ఆమోదించాలి

## - కార్యకర్తలు అధైర్య పడవద్దు -బిఆర్ఎస్ తోనే ప్రయాణం -మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్



**కారేపల్లి,డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పును ఆమోదిస్తూ ముందుకు కొనసాగాలని టిఆర్ఎస్ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ సూచించారు వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ సోమవారం కారేపల్లిలో పర్యటించారు. అసెంబ్లీ ఎలక్షన్ల అనంతరం మొదటిసారిగా కారేపల్లి వచ్చిన మాజీ ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నేతలు ఆత్మీయ అనురాగాల మధ్య స్వాగతం పలికారు. కారేపల్లి లోని సినిమా హాల్ సెంటర్ వద్దగల టీమోసాలో తన బిఆర్ఎస్ అనుచర వర్గంతో తేనీటి విందు ను స్వీకరించారు. ఈ సందకంభంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాటే శిరోధార్యంగా భావిస్తానన్నారు ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి దానిని పాజిటివ్గానే తీసుకోవాలన్నారు కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటానని కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలను, ప్రజలను ఆప్యాయంగా పలకరించి కుశల క్షేమ సమాచారాన్ని అడిగో తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ ను బిఆర్ఎస్ పార్టీ పై మండల ప్రజల యొక్క వైఖరినీ, పార్టీస్థితిగతులపై కొంత సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రతిక మిత్రులతో కొంత సమయాన్ని గడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల కో ఆప్షన్ అనీఫ్, సర్పంచ్ కుమార్, కిషోర్, నాయకులు సొసైటీ డైరక్టర్ మర్సకట్ల రోశయ్య, మాజీ సర్పంచ్ ఆంగోత్ మత్రునాయక్ రాము కోటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారు సమస్యల పరిష్కారమే లక్ష్యం

## విద్యుత్ వినియోగదారుల చైర్మన్ వేణుగోపాలా చారి



**కారేపల్లి,డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
విద్యుత్తు వాడకం దారుల సమస్కల పూర్తి పరిష్కారమే విద్యుత్ సంస్థ ధ్యేయమని ఆసంస్థ వినియోగదారుల చైర్మన్ ఎన్ వి వేణు గోపాలాచారి అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని క్రాస్ రోడ్ లో గల సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల సదస్సూ జరిగింది. ఈ సదస్సుకు కారేపల్లి, కామేపల్లి మండలాలకు చెందిన వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి చైర్మన్ వేణుగోపాలాచారికి వినతి పత్రాలు అందించారు ఈ సందర్భంగా వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడుతూ వినియోగదారులు తమ సమస్యలను స్థానికంగా ఉండే ఏడి, ఏఈ లకు వివరించి పరిష్కరించు కోవచ్చున్నారు. అలా పరిష్కారం కానటువంటి సమస్యలను మాత్రమే విద్యుత్ వినియోగదారుల సంస్థ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యధికంగా వినతులు వచ్చిన వాటిలో బిల్లుల సమస్యలు, మీటర్ మార్పిడి, నూతన లైన్ల తో పాటు, ట్రాన్స్ పార్మర్ల ఏర్పాటు తదితరాలు ఉన్నాయని, వాటిని అధికారులకు నివేదించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల టెక్నికల్ సభ్యులు టి. తిరుమల రావు, సభ్యులు చరణ్, ఏడి ఆనందకుమార్, ఏఈలు బి. విజయకుమార్ రామకృష్ణ, శ్రీనిమాసులు, లైన్ ఇన్ స్పెక్టర్ ఆశీర్వాదం, ఫోర్ మెన్ లక్ష్మీనారాయణ, లైన్మెన్ కోటా లాలయ్య, జేఎల్ఎంలు, ఆపరేటర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహాపడిపూజ



**కారేపల్లి,డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
మండలంలోని సీతారాంపురం గ్రామంలో చెన్నం శెట్టి భూషయ్య గురుస్వామి 18వ పడి సందర్భంగా ఆదివారం సాయంత్రం శరత్, ( శ్రీ ఆదిత్య సాయి) నాగేష్, భద్రయ్య గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నాగార సంకీర్తన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రదీప్ శర్మ గురుస్వామి సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలతో ముందుగా హారిద్ర గణపతి పూజతో ప్రారంభించి గణపతి కుమార అయ్యప్ప స్వాముల పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శర్మ గురుస్వామి భజనతో భక్తి గీతాలు ఆలపించారు. ప్రత్యేక పూజలు 18 మెట్లపై కర్పూరం వెలిగించి భక్తిని చాటుకున్నారు. అనంతరం తీర్థ ప్రాదాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రాములు స్వామి, రమేష్ స్వామి, అమృ స్వామి, బన్సీలాల్ స్వామి, మహేష్ స్వామి, నవీన్ స్వామి, మహేష్ స్వామి, కిరణ్ స్వామి, వివిధ గ్రామాల అయ్యప్ప స్వామి భక్తులు, మహిళా భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం కొనసాగాలి:

వైరా,డిసెంబర్18,ప్రభాతవార్త: రిటైర్డ్ అయిన ఉద్యోగులు వారి అను భవాలు ఆణిముత్యాలు అవి నేర్పువి జీవిత సత్యాలు అటువంటి అనుభవం కలిగినటువంటి ఎంతోకాలం సేవ చేసి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ కు సన్మానం చేయడం ఆనందదాయకమని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావుఅన్నారు. జాతీయ పెన్షనర్స్ డేను పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పెన్షనర్స్ సన్మాన కార్యక్రమం నందు మాట్లాడుతూ పెన్షనర్స్ వారి యొక్క అనుభవాలను భావితరాలకు తెలియజేయాలన్నారు. లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌కు ఎటువంటి కార్యక్రమాన్ని అప్పగించినప్పటిని దానిని పూర్తిస్థాయిలో ఫలితం సాధించే దిశగా పనిచేస్తామని తెలియ జేశారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరే వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, శీలం పిచ్చిరెడ్డి, మరికంటి రాంగోపాల్, చెరుకూరి శ్రీనివాసరావు, పెన్షనర్స్ సంఘ రాష్ట్ర కార్యదర్శి శరత్, మండల బాధ్యులు చిన్నయ్యసూరి, పైడిపల్లి సత్యనారాయణ, కొత్తా జగన్నాధం, చల్లా కృష్ణారావు, పాల్గొన్నారు.


# అన్నదానం మహా దానం

**వైరా,డిసెంబర్18,ప్రభాతవార్త:**




అన్నం పరబ్రహ్మ స్వరూపం అటువంటి అన్నాన్ని వృధా చేయకుండా ఇతరులకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయం సమీపాన లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పైడిపల్లి శ్రీనివాసరావు నూతన గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను ఎదురొనకంటూ ధాన్యం పండిస్తున్నారని, వారి శ్రమను వృధా చేయకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, గజ్జల కృష్ణమూర్తి, పైడిపల్లి శ్రీనివాసరావు, సైదా, పమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విధేయుడికి సన్మానం



**వైరా,డిసెంబర్18,ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంజీవరెడ్డి కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డిని జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలను టిఆర్ఎస్ పార్టీకి ఎదురు నిలబడి కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ఎన్నో పోలీస్‌స్టేషన్ నందు కేసులు ఎదుర్కొని శ్రమించినందుకు పార్టీ విధేయుడిగా గుర్తించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు దావీదు పిసిసి సభ్యులు, రాయల నాగేశ్వరరావు సమక్షంలో శాలువాతో సత్కరించారు.

## బాల భారతిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

స్థానిక బాల భారతి విద్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లూర్దుమాత చర్చి సహాయక గురువు ఫాదర్ ముగిరాల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే చీకటిలో నుంచి విజ్ఞానం అనే వెలుగులోకి రావడం అని, పిల్లలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించడమే అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



క్రీస్తు జననం గురించి తెలిపే పశువుల పాక, శాంటా క్లాస్ బహుమతులు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లలు ఫ్యాన్సీ డ్రస్సులు ధరించి నృత్యాలు చేయగా తల్లిదండ్రులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, వి. నాగరాజు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా మాస్టార్ రామకృష్ణకు ఉత్తమ అసిస్టెంట్ యోగా థెరపిస్టు అవార్డు



పెనుబల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఆదియోగి పరమేశ్వరా యోగ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా చింతకింద రామకృష్ణని నియమించారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు తుల్జాపూర్ వినోద్ నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన యోగా మాస్టార్ రామకృష్ణ కొన్నాళ్ళుగా తెలంగాణలోని పలు జిల్లాల్లోను, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలోనూ ఉచితంగా యోగ శిబిరాలు నిర్వహించి శిక్షణనిస్తున్నారు. రామకృష్ణ సేవలను గుర్తించిన ఆదియోగి పరమేశ్వరా యోగ ఫౌండేషన్ యోగా థెరపీ నేర్పించి, వారి నైపుణ్యాలను గుర్తించి ఉత్తమ అసిస్టెంట్ యోగా థెరపిస్టు అవార్డుతో సత్కరించారు. యోగా ఫౌండేషన్ వారు ఏకగ్రీవంగా రామకృష్ణను ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేశారు. ఉచిత యోగా క్యాంప్‌ల్లో పాల్గొనదలిచిన వారు 9701152515 (రామకృష్ణ యోగా మాస్టార్)ను సంప్రదించాలని కోరారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు అల్పాహారం



కల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దకోరుకొండి ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దిలీప్ మొదటి వర్ధంతి సందర్భంగా వారి స్నేహితులు సోమవారం ఆ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొని అల్పాహారం వితరణ చేసిన విద్యార్థులను అభినందించారు.

## గత ప్రభుత్వ పథకాలను కొనసాగించండి - మండల సర్వసభ్య సమావేశం తీర్మానం



తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

గత ప్రభుత్వ పథకాలను కొనసాగించాలని మండల సర్వసభ్య సమావేశం తీర్మానం చేసింది. సోమవారం తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితబంధు, బిసి బంధు, మైనారిటీ బంధు గతంలో ప్రారంభించి నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించారు. సమావేశంలో గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిం



చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని ప్రభాకర్, రుద్రాక్ష బ్రహ్మం, లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, అంబేద్కర్ నగర్ గ్రామసర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుబంధు అమలు చేయడంలో పాలకులు విఫలం



మరిపెడ,డిసెంబర్18,ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు రైతుబంధు ఎకరానికి రూ.15వేలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చెయడంలో విఫలం అయ్యారని బిఆర్ఎస్‌వి నాయకుల ప్రవీణ్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం సాధ్యంకాని హామీలు ఇచ్చారని వాటిని అమలువరుచక పోవడం వారి విజ్ఞతకే వదిలేయాలన్నారు. ఈ రోజుకు కూడా ఎకరం ఉన్నవారికి పూర్తిగా రైతుబంధు పడలేదని, ఎకరానికి రూ.7500ఇస్తామని చెప్పారని కనీసం రూ.5వేలకు కూడా దిక్కులేదన్నారు.

# సత్తుపల్లి వార్త

## కాంస్య పతకం సాధించిన తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు



కల్లూరు, డిసెంబర్ 18,ప్రభాతవార్త

33వ జాతీయ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలనందు తెలంగాణ రాష్ట్ర జట్టు హోరాహోరీగా ఢిల్లీ రాష్ట్రంలో పోరాడి విజయ కేతనాన్ని ఎగురవేసింది. ఈ కార్యక్రమంలో భారత దేశ ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంఎస్. త్యాగి, టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి లోకేశ్వర, మహారాష్ట్ర కెకె ఎఫ్ఐ జాయింట్ సెక్రటరి చంద్రజిత్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఖో ఖో అసోసియేషన్ రథసారధి జంగా రాఘవరెడ్డి, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య, టీం ఇంఛార్జి కె. రాధాకృష్ణ, ఖో ఖో శిక్షకులు వెంకటేష్, దుర్గారెడ్డి, తిరుమల, మాధవి, తెలంగాణ రాష్ట్రఅసోసియేషన్ బాధ్యులు ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ బాధ్యులు క్రీడా చేయూత బాధ్యులు గూడూరు కోటిరెడ్డి, డి. నారాయణరావు, రాజా, నారాయణ, చెరుపల్లి శ్రీహరి, శ్యాంబాబు, బిఐఎఫ్ ట్రస్ట్ బాధ్యులు ఆళ్ళ రంగారావు, ప్రతిభా విద్యాసంస్థల అధినేత లక్కినేని ప్రసాద్, ముళ్ళపూడి శిరీష, చావా నాగమల్లేశ్వరి సహాయ సహకారంతో ఈ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టును ముందుకు నడిపించినటువంటి పెద్దలు అందరు కూడా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన చర్చి ప్రారంభం



కల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని పోచవరం గ్రామంలో నూతన చర్చి భవన ప్రారంభ ప్రార్థనా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు దేవుని వాగ్దానంలో మాకు యుద్ధం యెహోవాదే అని ప్రభువు పలుకు అందినది, ఆ యేసు ప్రభు దేవుడు ప్రజలందరిని సుఖ సంతోషాలతో చూడాలి అని, ఆ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ప్రార్థనలో గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, తాళ్ళూరి రమేష్, బాదం ప్రభాకర్, కెవీఆర్, సంగం, ఆళ్ళకుంట నాగేశ్వరరావు, పి. నగేష్, ఉస్మాన్, తురాబలి, హుస్సేన్, తురాబలి, రామకృష్ణ, మట్ట భరత్, దారావత్ మోహన్, సత్యం, నల్లగట్ల పుల్లయ్య, కాకర్ల రంగారావు, పోట్రు శ్రీను, కుసునూరి బాలతో పాటు కల్లూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ, తెలుగుదేశం నాయకులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# హసన్ పర్తిలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**-ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం**

**-ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం**

**-కబ్జా భూములపై ప్రత్యేక దృష్టి**

హసన్ పర్తి ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో పెర్దన్నపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.ఆర్.నాగరాజు ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంతో పాటు సీతంపేట, పెంబర్తి, సీతానగరం, నాగారం గ్రామాలలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మొదటగా హసన్ పర్తిలోని ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, వెంకటేశ్వరునికి మొక్కలు చెల్లించుకున్నాడు. కిడ్స్ కళాశాల క్రాస్ వద్ద ఎమ్మెల్యే నాగరాజుకు ఎర్రగట్టుగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి, తిరుపతి ఒకటో డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వరుని ఆశీస్సులతో రానున్న రోజుల్లో హసం పర్తి మండలాన్ని అన్ని విధులుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం హసన్ పర్తి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సుమారు 100 కిలోల పూలతో అంబేద్కర్ విగ్రహానికి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు నన్నెం శెట్టిస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ బల్సుకురి శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్, అరెల్లి వెంకటస్వామి, గొర్రె కిరణ్, గొర్రె రమేష్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ తదితరులు ఎమ్మెల్యే నాగరాజును పూలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హసన్‌పర్తి ప్రజలు నిజమైన ప్రజాస్వామీక వాదులుగా ఎన్నికల్లో ప్రవర్తించి ఓటు విలువను తెలిపారని కితాబ్ ఇచ్చాడు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం సీతంపేట, గంటరుపల్లి, పెంబర్తి, సీతానగరం, నాగారం గ్రామాలలో విజయాత్ర చేపట్టి తనను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, హనంకొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు వివాహ మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మండల ప్రజలతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే



నాగరాజును పుష్పగుచ్చాలతో శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా, తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పుకునే విధంగా తమ తీర్పును ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమస్య పరిష్కారానికి అయిన తమ వద్దకు స్వేచ్ఛగా రావచ్చుని, తాను కూడా సీఎం రేవంత్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ అనునత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నాడు. ఈ సన్మాన కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కేయూకు యు ఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

కేయూ కీర్తి కిరీటంలో మరియొక మణిహారం చేరింది. 2023 యూఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలబడింది. యూఐ గ్రీన్ మెట్రిక్లో ప్రపంచ స్థాయి యూనివర్శిటీలలో కేయూ విశ్వవిద్యాలయం 600వ స్థానంలో దేశంలోని విశ్వవిద్యాలయాల్లో 29వ స్థానంలో తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో మొదటిస్థానంలో తెలుగు రాష్ట్రాల విశ్వ విద్యాలయాలలో రెండవ స్థానంలో నిలబడి తన సత్తా చాటింది. దీనికి సంబంధించిన సర్టిఫికెట్ యుఐ గ్రీన్ మెట్రిక్ చైర్పర్సన్ నుంచి మెయిల్‌లో అందినట్లు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఈ సందర్భంగా బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను అభినందించారు. ఇటీవల న్యాక్ ఎప్లస్ గ్రేడింగ్‌ను సాధించటంను కూడా గుర్తు చేశారు. మరింత అభివృద్ధి చేయటంలో కృషి చేయాలని ఉద్యోగులు, విద్యార్థులను కోరారు.

## సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీలక్ష్మిగణపతి ఆలయంలో మహా అన్నదానం



ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ సుబేదారి ఎక్సైజ్ కాలనీలోని సోమవార రోజున శ్రీ లక్ష్మిగణపతి దేవస్థానంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటుగా అశేషంగా కదిలి వచ్చిన భక్తజన సంద్రం మధ్య స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాద వితరణ స్వీకరించారు. ఆలయ కమిటీ ఈ మహాకార్యాని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్, అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు



ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ నుబేదారిలోని కేఆర్ నాగరాజు నివాసంలో హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధు మర్యాద ్పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్‌కి అన్ని వేళలా తన యొక్క సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, వేణు, శ్యాంసుందర్, రాములు నాయక్, లక్ష్మిప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఆర్చరి జట్టు ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

కేయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులను సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీకి ఆర్చరీ స్త్రీ, పురుషుల జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 19నుంచి 23తేదీలలో గురువు కాశీ యూనివర్శిటీ బటిండాలో జరుగుతాయని తెలిపారు.

## సిఐ అంబర్ కిషోర్ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు



ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కమీషనర్ కార్యాలయంలో సోమవారం సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు సిపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు సీనియర్ సిటిజన్ల యొక్క సమస్యలను వివరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్ప్ డెస్కుల ఏర్పాట్లపై ఫోరం సభ్యులు సిపి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సీనియర్ సిటిజం ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చంద్రమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.




## యువ కళాకారులు సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*



27వ జాతీయ యువజన ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉన్న 15ఏళ్ళ నుండి 29 సంవత్సరాల లోపు వయసు ్స ఉన్న యువ కళాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్దాయిలో గుర్తింపు పొందేందుకు ఎంపిక చేయనున్నట్లు నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి సోమవారం స్దానిక విలేకరులకు తెలిపారు. సామూహిక ప్రదర్శనలు, వ్యక్తిగత ప్రదర్శనలు, పోస్టర్ తయారీ, వకృత్వ పోటీ, ఫోటోగ్రఫీ పోటీలలో ఉత్తమంగా ఎంపికైన కళాకారులను రాష్ట్ర, జాతీయ స్దాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని యువ కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

## జెర్రిపోతులను సన్మానించిన డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ



*నేలకొండపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ ఏబ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణను సోమవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు, ఖమ్మం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ ఒబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరునియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మునీర్ ఎంపిక

*మరిపెడ, డిసెంబర్18,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మరిపెడ సెయింట్ అగస్టీన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.కె మునీర్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాద్యాయురాలు సిస్టర్ దీన, వ్యాయామ ఉపాద్యాయుడు సుమన్‌లు తెలిపారు. సోమవారం జిల్లాలోని కురవి నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో 14సంవత్సరాల బాలుర విభాగంలో మునీర్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో స్థానం దక్కించుకున్నాడన్నారు. త్వరలో జనగామ జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొంటారని తెలిపారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించడం అభినందిచదగిన విషయమన్నారు. మునీర్‌ను అభినందించిన వారిలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ షీనాటోమ్, వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రాన్సీ సిస్టర్లు జోశ్విన్, ట్విన్సీ, జ్యోతిష్, ఆగ్నస్, స్టాఫ్ సెక్రటరీలు ప్రసాదరావు, రాణి, ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైద్య సీతారాముడు

**-తండ్రి నుండి తనయుడు వరకు ఆదివాసీల సేవకులే**

**-ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితమైన మెడిలైఫ్ వైద్యశాల**

**-ప్రజల మన్ననలు పొందుతున్న వైద్యుడు డా.బీ.వీ.సీతారామరాజు**




**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మారుమూల నియోజకవర్గమైన భద్రాచలంలో ఓ ఆసుపత్రి ఉమ్మడి జిల్లా ప్రజలందరిని ఆకర్షిస్తుంది. ఆ వైద్యుడి హస్తవాసీ మంచిదంటూ ప్రజలు కితాబు నిస్తున్నారు. అదే భద్రాచలం బస్టాండ్ ఎదురుగా గల మెడిలైఫ్ ఆసుపత్రి. ఆ ఆసుపత్రిలోని వైద్యుడు డా.బీ.వీ. సీతారామరాజు (ఎం.డీ) వద్దకు వస్తే ఎంతటి వ్యాధి అయినా మెరుగు పడాల్సిందేనంటూ ప్రజలు ప్రశంసిస్తున్నారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతమైన భద్రాచలంలో అనేక మంది ఆదివాసీ, గిరిజన, కొండరెడ్ల ప్రజలు ఈ వైద్యుడు వద్దకు బారులు తీరుతారు. తమకు అందుబాటు ధరలో అధునాతన వైద్యసేవలు కల్పిస్తారని ప్రజలు భావిస్తుంటారు. గత 17 సంవత్సరాలుగా ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుండగా ఇప్పటి వరకు ఎటువంటి మచ్చ లేదనడంపై అతిశయోక్తి కలుగకమానదు. అనేక సార్లు మారుమూల అటవీ గ్రామాల్లో నేరుగా గిరిజనుల వద్దకే వెళ్ళి మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి, రక్త పూతలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేసి గిరిజనుల వ్యాధులను నయం చేసిన ఘనత సీతారామరాజుకే సొంతం. నిత్యం ఆసుపత్రి వద్ద జనాలు బారులు తీరినా విస్సుకోకుండా తమ ఆరోగ్య మెరుగు కోసం చక్కని వైద్య సేవలు అందిస్తారనే భావన సైతం ప్రజల్లో ఉంది. డాక్టర్ బీ.వీ.సీతారామరాజు ఎం.డీ జనరల్ మెడిసిన్, ఫిజీషియన్ (బీ.పీ., షుగర్, టీ.బీ, పక్షవాతం మరియు గుండె సంబంధిత వ్యాధులు) నిపుణులు.

**-అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్యసేవలు**

మెడిలైఫ్ ఆసుపత్రిలో ఆదివారం వచ్చిందంటే పలు రకాల వ్యాధిగ్రస్తులతో ఆసుపత్రి కిక్కిరిసి పోతుంది. దీనికి కారణం ఆదివారం అనుభవజ్ఞులైన న్యూరో ఫిజీషియన్ (మైగ్రేన్ తలనొప్పి, మూర్ఛ, ఫిట్స్, పక్షవాతం మొదలగున్న వ్యాధుల నిపుణురాలు) డాక్టర్ సీత ఎం.డీ., డీఎం మరియు నెఫ్రాలజిస్ట్ (డయాలసిస్, కిడ్నీ సంబంధించినవి) వైద్య నిపుణులు డాక్టర్ పీ.రాహుల్ ఎం.డీ.,డీ.ఎం వైద్యులు అందుబాటులో ఉంటారు. వీరికి వద్ద చూపించుకొనుటకు వ్యాధిగ్రస్తులు రెండు రోజుల ముందు నుండే అపాయిట్‌మెంట్ లెటర్ రాయించుకుని వేచి చూస్తుంటారు.



**-తండ్రి నుండి తనయుడు వరకు ఆదివాసీల సేవకులే**

భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఎదురుగా గల మెడిలైఫ్ ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ బీ.వీ.సీతారామరాజు తండ్రి అయిన డాక్టర్ సుబ్బరాజు కూడా ప్రముఖ వైద్య నిపుణులు. ఈయన కూడా ఏజెన్సీ ప్రజలందరికి సుపరిచితమే. పట్టణంలోని పాత ఎల్ఐసీ రోడ్డు మారుతీ పారామెడికల్ కళాశాల ఎదురుగా నీలా నర్సింగ్ హోం వైద్యశాలను నిర్వహిస్తూ అనేక మంది ఆదివాసీ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. సీతారామరాజు కూడా తన తండ్రి బాటలోనే నడుస్తూ తండ్రి మాదిరిగానే మచ్చలేని వైద్యుడిగా కొనసాగుతూ తన తండ్రి పేరును సైతం నిలబెడుతున్నారు.

**-భద్రాద్రి రాముని ఆశీసులతో మరిన్ని వైద్య సేవలు అందిస్తాం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులతో మరిన్ని వైద్యసేవలను ఆదివాసీలకు, నిరుపేద ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు డా. బీ. వీ. సీతారామరాజు ప్రభాతవార్తకు తెలిపారు. వైద్యం అనేది వృత్తిలా కాకుండా ప్రజలకు మంచి చేయడమే పరమావధిగా సామాజిక బాధ్యతగా తీసుకుని వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. చాలా మంది నిరుపేద దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తమ వద్దకు వచ్చి సమస్య చెప్పగానే చలించి అతి తక్కువ ఫీజుతో వ్యాధిగ్రస్తుడిని ఆసుపత్రిలో అడ్మిట్ చేయించుకుని ఆ వ్యాధి నయం అయ్యే వరకు బాధ్యత తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా వ్యాధిగ్రస్తులను రక్త పరీక్షలు, ఎక్స్ రేయిలు అంటూ, తదితర వైద్య పరీక్షలు అంటూ ఇతర ప్రాంతాలకు ఉరుకులు పరుగులు పెట్టించకుండా తమ ఆసుపత్రి వద్దనే అందుబాటులో అన్ని పరీక్షలు చేస్తామని, తక్కువ సమయంలోనే రిపోర్టులు వస్తాయని, దానిని బట్టి ప్రజలకు వెంటనే వైద్యసేవలు అందిస్తామని అన్నారు. ఆ శ్రీసీతారామచంద్రస్వామి వారి చల్లని చూపు మాపై ఉండడం వల్ల ప్రజలకు సేవ చేయగలుగుతున్నామని, మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు.

## పరుశురామవతారంలో పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు పరుశురామవతారం విశిష్టతను వివరించారు. శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను 21 మారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలు పొందుతారని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిజమాబాద్‌కు చెందిన ఎస్.చిరంజీవాచార్యులు ఆధ్వర్యంలో ద్రౌపతి స్వయంవరం - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు నిజరూపమైన శ్రీరామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# 21న సింగరేణి ఎన్నికలపై రాష్ట్ర హైకోర్టు తీర్పు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**




సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాలకు జరుగుతున్న గుర్తింపు ఎన్నికల నిర్వాహణపై ఈ నెల 21వ తేదీన రాష్ట్ర హైకోర్టు తీర్పు నివ్వనుంది. సింగరేణి ఎన్నికల నిర్వాహణ ఆలస్యం అవుతున్నందు వల్ల కొన్ని కార్మిక సంఘాలు కోర్టును ఆశ్రయించడం వల్ల హైకోర్టు గతంలోనే డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తీర్పునిచ్చింది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఎన్నికలను కొనసాగుతున్న షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తిరిగి హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో 3వ తేదీన ఎన్నికల ఫలితాల అనంతరం 5వ తేదీన కార్మిక శాఖ అధికారులు ఎన్నికల్లో పాల్గొంటున్న సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి, ఈ నెల 27వ తేదీన గతంలో సమర్పించిన నామినేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించింది. ఎన్నికల తరువాత జరిగిన రాజకీయ మార్పుల వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి ఎన్నికలు కొత్త ప్రభుత్వం ఇప్పుడే వచ్చినందు వల్ల ఎన్నికలు నిర్వహించడానికి మార్చి వరకు గడువు ఇవ్వాలని కోరింది. కాగా రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి అభ్యర్థనపై ఎవరైనా అభ్యంతరం ఉంటే 21 లోపు కౌంటర్ పిటిషన్ ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 21వ తేదీన ఇరు వర్గాలవాధనలు విన్న తరువాత హైకోర్టు ఒక నిర్ణయం ప్రకటించనుంది. ఆ నిర్ణయం కోసమే కార్మిక సంఘం ప్రతినిధులలో, నాయకులలో టెన్షన్ టెన్షన్‌కు గురవుతున్నారు. ఈ నెల 27వ తేదీన ఎన్నికలు జరుగుతాయా... లేదా అని సందిగ్ధంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులున్నారు.

